# ఓ సబల కథ

దోనేపూడి ప్రేమదులారి

"నాకు నీమీద కోపం లేదు. అసహ్యం లేదు... మిడిల్ ఏజ్‌కి వచ్చేస్తున్నాను. నాకు పిల్లలు కావాలి. అందుకు మరో పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నాను..."

భర్త మాటలకి నెత్తిన పిడుగు పడ్డట్లు అదిరిపడింది అరుంధతి.

"ఏమిటి మీరనేది?" ఆమె మాటలు తడబడ్డాయి.

మళ్ళీ అంత ఖచ్చితంగానూ చెప్పాడు రాజశేఖరం- "పిల్లల కోసం నేను మళ్ళీ పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నాను."

"అంత మాటనకండి ప్లీజ్... నాలో ఏ లోపం లేదని మీరు చూపించిన డాక్టర్ చెప్పారు కదా..."

"అంటే నాలో లోపముందా?"

"ఎందుకండి అంత కర్కశంగా మాట్లాడతారు... నేనా మాట అన్నానా... ఇన్నాళ్ళ మన వివాహ బంధం గురించి ఆలోచించమంటున్నాను."

"నాకు అవసరం లేదంటున్నాను..."

"ఏమండీ... ప్లీజ్..." ఆమె మాటలు ఇంకా నోట్లో వుండగానే అతనక్కడ నుంచి విసవిసా వెళ్ళిపోయాడు. అరుంధతి నోరు మూగవోయింది. కళ్ళు వర్షించసాగాయి. అలా ఎంతసేపు ఏడుస్తూ పడుకుందో ఆమెకే తెలీదు.

ఇది ఆరోజు జరిగిన విషయమే కాని ఆ ఒక్కరోజుకే పరిమితమైన విషయం కాదు. ఆరోజు నుంచి ప్రతీరోజు ఆమెకు దాదాపుగా అలాగే గడుస్తోంది.

అగని అరచి అతనికి నోరు నొప్పి పుట్టి అరవడం మానుకున్నాడు. చేయదల్చుకున్న పని కోసం రకరకాల ప్రయత్నాలు చేయసాగాడు. ఏడ్చి ఏడ్చి ఆమె కళ్ళు ఎండిపోయాయి. కంటి వెంట నీరు

రావడం లేదు. ఎండిపోయిన కళ్ళతో అతని చర్యల్ని గమనించి కూడా గమనించనట్లే వుంది.

రోజులు గడుస్తున్నాయి.

కొందరికి ఆశాజనకంగా... మరి కొందరికి

ఆనాడు బెదిరించిన రాజశేఖరం నువ్వు ఛస్తానని బెదిరించినా నేను వేరే పెళ్ళి చేసుకుతీరతానని ఈనాడు హుంకరిస్తున్నాడు.

ఎంత తేడా!





భారంగా...

కాలం మనసు గాయాన్ని మాన్పగలదు. మనసు మొద్దుబారేటట్లు చేయగలదు.

పెళ్ళయ్యేంత వరకూ నువ్వు లేకపోతే నేను బ్రతకలేను. ఆత్మహత్య చేసుకుంటానని

అర్థం కావడం లేదు అరుంధతికి.

ఇది నావల్ల వచ్చిందా?

కాదు- అంతకు ముందు ఈమె నా స్వంతం కావాలని అతని మనసు ఆరాట పడింది. తీరా స్వంతం అయ్యాక ఈమె ఎక్కడికి పోతుందీ,

ఎన్నున్నా, ఎన్నాళ్ళయినా నాదిగానే పడివుంటుంది. ఈ భావనే అతడిని తనమీద నిర్లక్ష్యంతో మరెవరినో అంది పుచ్చుకొనే పరుగుకు ప్రోత్సహిస్తోంది! ఇదీ మగాడి ధీమా! ఆడదాని అబలత్వం!

జారిపోతుందనుకున్నప్పుడే ఎవరికైనా ఆ వస్తువు విలువ తెలిసేది. ఈ ఆలోచన రాగానే అరుంధతికి ఏదో అర్థమైనట్లనిపించింది.

అంతే! ఆమె బుర్ర పాదరసంలా పనిచేయసాగింది.

''మీరు నిజంగా చెప్పండి పిల్లల కోసమేనా మీరు మళ్ళీ పెళ్ళికి సిద్ధపడింది? లేకపోతే నామీద మొహం మొత్తిందా?'' అరుంధతి సూటిగా అడిగిన ఆ ప్రశ్న అప్పుడే ఇంట్లోకి అడుగుపెడుతున్న రాజశేఖరాన్ని కొద్దిగా తికమక పెట్టింది. అయినా ఆ విషయం బయటపడకుండా మేకపోతు గాంభీర్యాన్ని నటిస్తూ అడిగాడు. ''ఏం? మొహం మొత్తిందంటే ఏం చేస్తావ్? మీదపడి కరుస్తావా?''

''నేనెందుకు కరుస్తాను? అరుస్తాను? విదిలించి కొడుతుంటే వదలకుండా పట్టుక్కూర్చునేంత సిగ్గులేనిదాన్ని కాదు...'' అరుంధతి గొంతులో కోపం తొంగి చూసింది.

''ఏం బెదిరిస్తున్నావా?'' రాజశేఖరం కోపంతో రెట్టించాడు.

''నేను కాదు బెదిరించేది- మీరు...''

''నేను బెదిరించడం లేదు. మనసులోవున్న మాటని చెప్పాను. నువ్వంటే నాకు...''

''ప్రేమ... నేను లేకుండా బ్రతకలేరు...''

''అలా వెంటపడ్డప్పుడు నువ్వెంత బెట్టు చేసావో నాకిప్పటికీ గుర్తుంది... ఇప్పుడు చెప్తున్నాను నువ్వంటే నాకు ప్రేమ, దోమ లేదు- చిరాకు, అసహ్యం వుంది...''

''అందుకే మరో పెళ్ళి చేసుకోవాలను కుంటున్నారా?''

''అవును... మరోమాట చెప్తున్నాను. జాగ్రత్తగా విను. నీ గుండె పగుల్తుందేమో... నేను ఓ 'ఆండ్రాలజిస్ట్'ని కలిసాను. అతను నన్ను పరీక్షించి వూడోస్పెర్మియా వల్ల నాకు నీతోనే కాదు- మరెవరితోనూ పిల్లలు పుట్టరని చెప్పాడు.

తలమీద గట్టిగా ఇనుపరాడ్‌తో మోదినట్లని పించింది అరుంధతికి. రాజశేఖరం శివమెత్తినట్లు మాట్లాడుకుంటూ పోతున్నాడు.

''నీతో ఇలాగే కాపురం చేస్తే నాలో ఏదో లోపముందని ఎవ్వరైనా అనుకోవచ్చు. నీలో లోపముంది కాబట్టి వేరే పెళ్ళి చేసుకున్నానని ఎవ్వరైనా అనుకోవాలి...''

అరుంధతికి అయోమయంగా అనిపించసాగింది.

''మరి, ఆమెకీ పిల్లలు పుట్టరుగా...''

''కొన్నాళ్ళు కొత్త జీవితం...

పాతే రోత... చరిత్ర మళ్ళీ పునరావృతమవుతుందని చదువుకోలేదా చిన్నప్పుడు!

అరుంధతికి అరికాలి మంట నెత్తికెక్కింది.




ఆ దుర్మార్గుణ్ణి అలాగే వదిలేస్తే ఇంకా ఎలాంటి అవాకులు, చెవాకులు వాగుతాడో? వెంటనే నోరు మూయించాలి. అదే తన తక్షణ కర్తవ్యం. అలా అనిపించడమే ఆలశ్యం అబల అరుంధతి కాస్తా సబలగా మారింది.

''నువ్వు కాదురా మళ్ళీ పెళ్ళి చేసుకునేది- నేను... నేను చేసుకుంటాను. నీమీద అసహ్యం వేసే కాదు- నువ్వు పిల్లలు పుట్టించలేవని లోకానికి చెప్పడానికి...'' అరుంధతి రుద్రమదేవైంది.

ఆమె కళ్ళు ఎరుపెక్కాయి. కంఠంలో రౌద్రం చోటుచేసుకుంది. మనిషి కోపంతో వూగిపోసాగింది.

అంతవరకూ ఆమెని సతీ అరుంధతిగానే తప్ప అలా చూడని రాజశేఖరానికి మతిపోయింది.

మాటలు మరిచి స్థాణువులా నిల్చుండిపోయాడు.

అరుంధతి మాత్రం ఆగకుండా అదే మాటని మళ్ళీ మళ్ళీ అనసాగింది. ''నిజమేరా నేను మళ్ళీ పెళ్ళి చేసుకుంటాను- పిల్లల కోసం. నేను వెళ్తున్నాను...'' అతడిని తోసుకుంటూ బయటకు నడిచింది అరుంధతి.

తలుపులన్నీ మూసేసి పిల్లిని రెచ్చగొట్టాననే విషయం అతను గ్రహించేసరికే పిల్లి ఆత్మరక్షణ కోసం అతని కళ్ళని పీకేయకుండానే గుమ్మం దాటేసింది.

★